కర్నూలు | నంద్యాల వార్త

13 సెప్టెంబర్, 2022 మంగళవారం పేజీలు 4

పేద ఆడపిల్ల కుటుంబాలకు వైఎస్సార్ కళ్యాణమస్తు,షాదీతోపా వరం

- మంత్రి గుమ్మనూరు జయరాం

ఆలూరు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త

నిరుపేద ఆడపిల్లల కుటుంబాలకు వైఎస్సార్ కళ్యాణమస్తు,వైఎస్సార్ షాదీతోఫా ఓ వరమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. సోమవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయం నందు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే సిఎం జగన్ మోహన్‌రెడ్డి మంత్రి,మహిళలు,భవన నిర్మాణ కార్మికులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ ఎస్‌సి,ఎస్‌టి,బిసి,వికలాంగులు,భవన నిర్మాణ కార్మికులు,ముస్లిం మైనార్టీ పేద అమ్మాయిల వివాహాలకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తోడ్పాటు అందిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిన ముఖ్యమంత్రి జగనన్నకు మహిళలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అక్టోబరు 1నుండి వైఎస్సార్ కళ్యాణమస్తు,షాదీతోఫా ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 98.44శాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మేనిఫెస్టులో మరో కీలక హామీని సిఎం జగన్ నెరవేర్చి రాష్ట్ర ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి,ఎంపిపి కురువ శ్రీరాములు, వైస్ ఎంపిపి నాగవేణి,మాజీ జడ్‌పిటిసి రామ్‌భీమ్‌నాయుడు,మండల కన్వినర్ వీరేష్, వెలుగు ఏసి నవీన్,ఎంపిటిసి సభ్యులు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



టీడీపీ అధికారంలోకి రాగానే.. అన్న క్యాంటీన్లు తెరుస్తాం

- మాజీ ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి

ఓర్వకల్లు, సెప్టెంబర్12, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు తెరుస్తామని టీడీపీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి,మాజీ జెడ్పీచైర్మెన్ మల్లెల రాజశేఖర్ అన్నారు.సోమవారం స్థానిక ఓర్వకల్లులో అన్న క్యాంటీన్లు కూల్చివేత నిరసనగాఅన్నక్యాంటీన్ ఏర్పాటు చేసి దాదాపుగా 1000మంది అన్నదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు అన్నం పేట్టాలన్న లక్ష్యంతో టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాంటీన్‌లను వైసీపీ ప్రభుత్వంముసివేయడం సిగ్గు చేటన్నారు.క్యాంటీన్లు నిర్వహిస్తే టీడీపీ కి పేరుప్రతిష్టలు వస్తాయన్న దురుద్దేశంతోనే వైసీపీ అధికారంలోకి రాగానేఅన్నక్యాంటీన్లు మూసి వేసి పేదప్రజల కడుపు కొట్టిందని మండిపడ్డారు.పేదల కోసం టీడీపీ నాయకులు అన్న క్యాంటీన్లు నిర్వహిస్తుంటే వారిపై కేసులు పెట్టడం దారుణమన్నారు. ప్రభుత్వ ఆరాచకాలు,దౌర్జన్యాలకుప్రజలు ఓటుతో బుద్ధిచెప్పుతార న్నారు. కార్యక్రమంలోనంద్యాల పార్లమెంట్‌మహిళ అధ్యక్షురాలు పార్వతమ్మ,మండల కన్వీనర్ గోవిందరెడ్డి, సర్పంచ్ మోహన్ రెడ్డి, నాగేశ్వరరెడ్డి,అల్లాబాబు,రామగోవింద్,జీకె సుధాకర్ టీడీపీ కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో విద్యుత్ సబ్‌స్టేషన్..!

- కార్యాలయం లేక నానా ఇబ్బందులు
- కంట్రోల్ రూమ్‌ని ఆఫీసుకి మార్చిన వైనం
- విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నీళ్లు నిలబడి చెరువులా తలపిస్తున్న వైనం..

కౌతాళం, సెప్టెంబర్12, ప్రభాతవార్త ; మండలకేంద్రమైన కౌతాళంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సమస్యలు నెలకొన్నాయి. అరకొర వసతులతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయం లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. కంట్రోల్ రూమ్‌నే ఆఫీసు కార్యాలయంగా విద్యుత్ సిబ్బంది మార్చుకున్నారు. కంట్రోల్ రూము శిథిలావస్థకు చేరుకోవడంతో సిబ్బంది ఆందోళనకు గురవుతున్నారు. కనీస వసతులు లేక విద్యుత్‌శాఖ కేంద్రంగా మారినా చుట్టూ ప్రహారీగోడ లేక ముళ్లకపంతో కప్పబడిందని వాపోతున్నారు. సబ్‌స్టేషన్‌లో రాత్రివేళల్లో తిరగాలంటే భయమేస్తోందని, ఎక్కడ విష సర్పాలు సంచరిస్తాయోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా కొత్త కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, కనీస సౌకర్యాలు కల్పించాలని విద్యుత్ సిబ్బంది కోరుతున్నారు.

– విద్యుత్ ఏఈ నరసన్న వివరణ

ఈ విషయంపై విద్యుత్ ఏఈ నరసన్నను వివరణ కోరగా, తాను నెలక్రితం ఇక్కడికి బదిలీపై రావడం జరిగిందన్నారు. ఇక్కడ గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ సబ్‌స్టేషన్ భవనం లేక కంట్రోల్ రూమ్‌ని ఆఫీసు రూమ్‌గా మార్చుకున్నామని, కనీసం కూర్చోవడానికి అధికారులకు కనీస సరిపడా స్థలం లేక ఆరుబయట కూర్చొంటారని తెలిపారు. ఉన్నతాధికారులకు విన్నవించాం. అధికారులు స్పందించి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆఫీసు, కంప్యూటర్ రూమ్‌లను ప్రహారీగోడను నిర్మించాలని ప్రతిపాదించాం.

ప్రతి ఫిర్యాదుకు న్యాయం

– జిల్లా ఎస్పీ సిద్ధార్థ్

: స్పందన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.

కర్నూలు, సెప్టెంబర్ 12,ప్రభాతవార్త : ల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి ఈరోజు మొత్తం 103 ఫిర్యాదులు వచ్చాయి.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1) నాకు, నాబిడ్డలకు చెందిన స్థలాన్ని మరొకరు ఆక్రమించుకున్నారని కర్నూలు క్రిష్ణనగర్ కు చెందిన లక్ష్మీ ఫిర్యాదు చేశారు.2)గ్రీన్ కో సోలార్ కంపెనీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకొని మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఓర్వకల్లు చెందిన ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు చేశారు.3) కోర్టులో జూనియర్ అసిస్టెంట్ , అటెండర్ ఉద్యోగాలను ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకోని మోసగించిన వారిపై చర్యలు తీసుకోవాలని కర్నూలుకు చెందిన చిన్నరంగడు ఫిర్యాదు చేశారు. 5)నాఖాతా నుండి నగదును దింగలించిన సైబర్ నేరగాళ్ళ పై చర్యలు తీసుకొని తిరిగి నా నగదు రికవరీ చేసి ఇవ్వగలరని కర్నూలుకు చెందిన మనోహర్ ఫిర్యాదు చేశారు.స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు.అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి. ప్రసాద్ , డిఎస్పీలు వెంకటాద్రి, యుగంధర్ బాబు పాల్గొన్నారు.

ఓట్ల కోసం మంటలు..!

- టి.డి.పి.రంగప్రవేశం
- పొలాలు చూపండి : ఇక్కడ మేమున్నాం
- విచారణ చేస్తున్నాం : తహసిల్దార్

మిడుతూరు,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త: ఓట్ల కోసం రాజకీయాలు కావచ్చు తమని నమ్మిన వారిని మేలు చేసేందుకు అనుకోవచ్చు, పట్టా పాసు పుస్తకాలు ఇప్పించారు. పొలాలు ఎక్కడ వున్నాయనేది లబ్దిదారులకు రెవెన్యూ అధికారులు చూపించలేదు. అయితే పొలాల్లో మేమున్నామని ఆ గ్రామస్తులు అడ్డుకుంటున్నారు. దాదాపు 27 సంవత్సరాల తర్వాత ఈ సమస్యను సిపియం తెరపైకి తెచ్చింది. పొలాల స్థితిగతులను పరిశీలించేందుకు వి.ఆర్.ఓ. వి.ఆర్.ఏ.లతో తహసిల్దార్ ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. మరి పొలాలు దక్కేదెవరికి. మండల కేంద్రమైన మిడుతూరుకు చెందిన 28 ఎస్సీలకు, 4బి.సి.లకు 1996 సంవత్సరంలో అలగనూరు గ్రామ పరిధిలోని అసైన్డ్ భూములకు సంభంధించిన పట్టాలు ఇచ్చారు.తరువాత 2008 సంవత్సరంలో వీటికి పాసు పుస్తకాలు పంపిణి చేశారు. లబ్దిదారులకు ఒక్కొక్కరికి 5 ఎకరాలలోపు పొలాలు ఇచ్చారు. దీనికి సంభంధించిన రైతులకు రెవెన్యూ అధికారులు పొలాలు చూపించలేదు. కాగా రైతులు అప్పట్లో సొసైటిలో, బాయంకులో వ్యవసాయ ఋణాలు తీసుకున్నారు. కాగా మిడుతూరుకు చెందిన లబ్దిదారులు తమ వద్ద వున్న పట్టా పాసుపుస్తకాల ఆధారంగా పొలాలు సాగు చేయడానికి వెళ్ళారు. తమకున్న పొలమంత ముంపుకు గురైంది. ఉన్న అరకొర పొలం మీరు సాగు చేస్తే ఎలా అంటూ అలగనూరు గ్రామస్తులు అడ్డుకొని అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. కొద్ది రోజుల అనంతరం మిడుతూరుకు చెందిన లబ్దిదారులు అప్పటి ఆర్.డి.ఓ. నాగరాణి దృష్టికి సమస్యను తీసుకెళ్ళారు.వెంటనే స్పంధించిన ఆర్.డి.ఓ.మిడుతూరుకు చెందిన రైతులకు పొలాలు సర్వేచేసి చూపించాలని అప్పటి సర్వేయర్ సుజాతను ఆదేశించారు. ఆసర్వేయర్ పొలాలు చూపించేందుకు గ్రామస్తులు అడ్డుకోవడం జరిగింది.ఇది ఇలా ఉండగా ఆర్.డి.ఓ.నాగారాణికి హైదరాబాద్ రహాదారిలో రోడ్డు ప్రమాదం జరిగి ప్రాణాపాయ స్థితిలోకి వెళ్ళగా తిరిగి ఆమె ఇక్కడికి రాలేదు. దీంతో ఈ సమస్య మరుగున పడింది.

2లో

సచివాలయాల ఉద్యోగులు సానుకూలంగా వ్యవహరించాలి

: అక్కడి ఇబ్బంది ప్రతి పాఠశాల కు వెళ్ళాలి జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు

కర్నూలు, సెప్టెంబర్ 12,ప్రభాతవార్త : గ్రామ, వార్డ్ సచివాలయ సిబ్బంది ప్రజలతో సరైన విధంగా వ్యవహరించడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి.. ఫిర్యాదులు రాకుండా సచివాలయాన్ని వచ్చే ప్రజల పట్ల సానుకూల దృక్పథంతో స్పందించాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన స్పందన కార్యక్రమం లో ప్రజల నుండి కలెక్టర్ సమస్యలకు సంబంధించిన వినతులు స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.అర్జీల స్వీకరణ అనంతరం కలెక్టర్ స్పందన అర్జీల పరిష్కారం, ఇతర అంశాలపై జిల్లా అధికారులతో నేరుగా మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ,వార్డ్ సచివాలయాల్లో ప్రతి రోజూ గ్రీవెన్స్ డే అని, మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలతో గౌరవంగా వ్యవహరించాలని సూచించారు .. అలాగే తనిఖీలకు వెళ్ళే అధికారులు కూడా మధ్యాహ్న సమయంలో వెళ్లి పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు..సచివాలయాల్లో పని చేస్తున్న ఆయా శాఖల కు సంబంధించిన ఉద్యోగులు ఎలా పని చేస్తున్నారో ఆ శాఖల జిల్లా అధికారులు తరచు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ,వార్డ్ సచివాలయాలు, పంచాయతీ రాజ్,మునిసిపల్ పరిపాలన కు సంబంధించిన అర్జీలు 15 రోజుల్లో అయ్యాయని, కాకుండా అధికారులు శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..కన్సిస్టెంట్ రిథంస్ యాప్‌కు సంబంధించి ఏఎన్ఎం,ఇంజనీరింగ్ అసిస్టెంట్,మహిళా పోలీస్, వెల్ఫేర్ అసిస్టెంట్లు తమ పరిధిలోని ప్రతిపాఠశాలకు వెళ్లి తనిఖీచేయాలన్నారు. ఈఅంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు .ఈయాప్ ద్వారా పాఠశాలల్లో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి రైతు భరోసా కేంద్రానికి ఒక వాలంటీర్ ను నియమించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓలను ఆదేశించారు.42సచివాలయాల్లో ఈ- శ్రమ్ రిజిస్ట్రేషన్ జీరో ఉందని, వెంటనే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత ఎంపీడీఓ లను ఆదేశించారు..

స్పందన క్షేత్రస్తాయి పోటోలను అప్లోడ్ చేయాలి

- వార్తపత్రిల్లో వచ్చే ప్రతికూల వార్తలపై స్పందించాలి : జిల్లా కలెక్టర్

నంద్యాల, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: స్పందన సమస్యలు బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండా ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ జిల్లా అధికారులను అదేశించారు. సోమవారం ఆర్ఎఆర్ఎస్‌లోని వైయస్ ఆర్ సెంటనరీ హాల్‌లో స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర ్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి సంబందిత పోటోలను అప్లోడ్ చేయాలని అదేశించారు. చాలమంది అధికారులు ఈవిషయానిన సీరియస్‌గా తీసుకోవడం లేదని పరిష్కరించని పక్షంలో చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ అధికారులను అదేశించారు. ధరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లో రిఓపెన్ కాకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులపై స్పందిచి ఎపీఆన్‌లైన్ లీగల్ మేనేజ్ మెంట్ సిస్టం యాప్‌లో అప్లోడ్ చేయాలన్నారు. వార్తపత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందిస్తు క్షేత్రస్తాయిలో విచారించి యాక్షన్ టెకెన్ నివేదికలు సమర్పిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కొన్ని రు ద్రవరం మండలం నర్సాపురం గ్రామ వాసి నరసింహా సర్వేనం. 217/1లో 0.92 సెంట్లు, 217/3లో 0.335 సెంట్లు భూమికి పాస్‌బుక్కు ఇప్పించాలని కోరారు. ఉయ్యలవాడ మండలం బొడెమ్మ నూరు వాసి తులశమ్మ రెండు కళ్లు పోయాయని 2014లో సదరం క్యాంపులో చూపించుకున్నానని అప్పటి ఐడి నం. ప్రస్తుతం చెల్లు బాటు కావడం లేదని కొత్త ఐడి ఇప్పించాలని కోరారు. జూపాడుబంగ్లా మండలం బాస్కరాపురం నివాసులు శ్రీనివాసులు, గోపాల్, బి శ్రీనివాసులు, జనార్ధన్‌గౌడ్, నాగశేషులు, 2015 నుంచి తంగడెంచ పాలనలో వాచ్ మెన్‌గా పనిచేస్తున్నామని అందరికి జీతాలు పెరిగాయి మాకు పెరగలేదని న్యాయం చేయాలని కోరారు.కార ్యక్రమంలో 237 మంది అర్జీదారులు తమ సమస్యలపై వినతిపత్రాలు జిల్లా కలెక్టర్ సమర్పించారు.సంబంధిత అధికారులకు ఎండా ర్స్ చేస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.

విధులకు ఎప్పుడు రావాలో తెలియదా?

-45 నిమిషాలు ఆలస్యం వస్తే ఎలా : మేయర్

కర్నూలు మున్సిపాలిటి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్తః

విధులకు ఏ సమయానికి రావాలో తెలియదా అంటూ శానిటేషన్ అధికారులపై మేయర్ అసహనం వ్యక్తం చేశారు. సోమవారం తెల్లవారు జామున 5, 1, 8వ డివిజన్లలో వివిధ ప్రాంతాల్లో మేయర్ విస్తృతంగా పర్యటించారు. ముందుగా 5వ డివిజన్ బుధవారపేటలో 33వ సచివాలయం నందు మస్టర్‌పాయింట్ వద్దకు వెళ్లి అక్కడ ఏవరులేకపోవడంతో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్, సెక్రటరీలకు కాల్‌చేయగా లిఫ్ట్‌చేయలేదు. కాసేటి తరువాత సెక్రటరీ రాగ 45 నిమిషాల పాటు కార్మికుల హాజరే తీసుకోకుండా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారంటూ సెక్రటరీపై మేయర్ అసహనం వ్యక్తం చేశారు. అంతలోనే అక్కడికి చేరుకున్న మే స్త్రీని తనపరిధిలోని కార్మికులు ఎక్కడ పనిచేస్తున్నారని అడగగా మేస్త్రీ నుంచి సమాధానం లేకపోవడంతో కార్మికులు ఎక్కడ ఉన్నారో కూడ తెలియకుండా విధులు నిర్వహిస్తున్నారా అంటూ మండిపడ్డారు. 1వ డివిజన్లో అంబేద్కర్ సర్కిల్, చితంబరావు వీధి, కందేరి ప్రాంతాల్లో మేయర్ విస్తృతంగా పర్యటించి శానిటేషన్ పనులు పరిశీలించారు. 8వ డివిజన్ కొత్తపేట రైతుబజార్‌లోకి వెళ్లి అక్కడ ప్లాస్టిక్‌వాడకంపై అరాతీసి వాటి నష్టాలపై అవగాహన కల్పించారు. పుష్కర ఘాట్‌లో వినాయకుని విగ్రహాలు మెట్ల్లపై అలాగే ఉంచడంతో వెంటనే వాటిని నదిలోకి వదిలేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సోంపల్లి కృష్ణకాంత్‌రెడ్డి, షాషావలి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు రమేష్, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.



అకాల వర్షం దెబ్బకు పత్తి పంట ధమాల్..!

- పూర్తిస్థాయిలో పంటలు నష్టపోయిన రైతులు
- ఆదుకోవాలని ప్రభుత్వానికి రైతుల వినతి

కౌతాళం, సెప్టెంబర్12, ప్రభాతవార్త : ఇటీవల కురిసిన భారీ వర్షాల దెబ్బకు రైతుల పంటలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయి. దీంతో రైతులు పంటలను పూర్తిస్థాయిలో నష్టపోయారు. పంటలకు పెట్టిన పెట్టుబడులన్నీ నేలపాలయ్యాయి. రైతులు అప్పులను మూటగట్టుకున్నారు. మండలంలోని కౌతాళం, హాల్వి, ఎరిగేరి, మెలిగనూరు తదితర గ్రామాల్లో రైతులు సాగుచేసిన పంటలన్నీ వర్షాల దెబ్బకు పూర్తిగా తుడిచిపెట్టుకుని పోయాయి. కోట్లాది రూపాయల పంట పెట్టుబడులు నేలపాలయ్యాయి. వేల సంఖ్యలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కె.రామాంజనేయులు అనే రైతు పొలంలో వర్షపునీరు చేరడంతో పంటలకు చేఇసన రూ.70 వేలు నష్టపోయినట్లు వాపోయాడు. తనను ప్రభుత్వమే ఆదుకోవాలని, అప్పులు మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు.

తిరుపతికి వెళ్తే.. ఇల్లు గుల్లా..!

- తాళాలు వేసిన ఇళ్లల్లో చోరీ..
- రంగంలోకి క్లూస్ టీమ్..

కోసిగి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త : తిరుపతి వెంకన్న దర్శనార్థం రెండు ఇళ్లవారు తమ తమ ఇంటిల్లిపాదు తిరుమలకు వెళ్లితే.. వచ్చి చూసేసరికి ఇల్లు గుల్లా అయిన సంఘటన కోసిగిలో సోమవారం చోటు చేసుకుంది. తిరుమలలోని పాపనాశిని లో మునిగి పవిత్రులుగా మారితే.. ఇక్కడ ఇంట్లో మాత్రం దొంగలు జొరబడి ఇంటిని గుల్లా చేసారని బాదితులు ఆవేదన వ్యక్తం చేసాడు. వివరాల్లోకి వెళ్లితే..కోసిగిలోని మార్కండేయ స్వామి దేవాలయం సమీపంలో నివాసం ఉంటున్న పొబ్బతి కుమార్,అలాగే పక్కనే ఉంటున్న గడ్డం నాగరాజు కుటుంబీకులు తిరుపతికి శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనార్థం వెళ్లారు.. ఇందులో పొబ్బతి కుమార్ ఈ నెల 9వ తేదిన తన కుటుంబంతో కలసి వెళ్లగా, గడ్డం నాగరాజు 10వ తేదిన తన కుటుంబంతో తిరుపతికి వెళ్లారు..రెండు ఇళ్లకు తాళాలు వేసి చుట్టు పక్కల వారికి చెప్పి వెళ్లారు.. తిరుపతి దర్శనం ముగించుకుని పొబ్బతి కుమార్ ఆదివారం ఉదయం కోసిగికి చేరుకున్నాడు. వరండకు ఉన్న తాళం భద్రంగానే ఉంది. దానిని తెరుచుకుని లోపలికి వెళ్లి ఇంటి తాళం తీసేందుకు చూడగా అప్పటికే తాళం పగులగొట్టి ఉన్నట్లు గమనించాడు. అనుమానంతో తలుపులు తెరుచుకుని ఇంట్లో వెళ్లి చూడగా సామాన్లు, బట్టలు, విలువైన దుస్తులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి.. అలాగే బీరవాను తెరచి చూడగా అందులో ఉన్న రూ.10వేలు నగదు, రెండు జతల బంగారు చెవి దుద్దులు కనిపించలేదు. అంతేకాక 8 తులాల వెండి కడియాలు అపహరణకు గురైనట్లు గమనించాడు. దాదాపు రూ.50వేలు ఆస్థి చోరికి గురైనట్లు గమనించాడు. దీంతో వెంటనే చోరీ సమాచారాన్ని పోలీసులకు తెలియజేసాడు. విషయాన్ని తెలుసుకున్న ఎస్ఐ రాజారెడ్డి తన సిబ్బందితో సంఘటన స్థలం చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఇక గడ్డం నాగరాజు ఇంకా తన కుటుంబంతో తిరుపతిలోనే ఉండడంతో అతని ఇంటిలో కూడా చోరీ జరిగినట్లు నాగరాజు బందువులు తెలియజేయడంతో వారి ఇంటిని కూడా ఎస్ఐ రాజారెడ్డి పరిశీలించాడు.. కాగా అందులోకి కూడా దొంగలు చాకచక్యంగా ప్రవేశించి చోరీకి పాల్పడినట్లు తెలుసుకున్నారు.. గడ్డం నాగరాజు ఇంట్లో రూ.20వేల నగదు, రెండు వెండి కడియాలు, వెండి కుంకుమ భరణి అపహరణకు గురైనట్లు నాగరాజు బందువులు తెలియజేసారు..దీంతో ఎస్ఐ రాజారెడ్డి వెంటనే క్లూస్ టీమ్‌కు సమాచారం ఇవ్వడం జరిగింది.. వారువచ్చి దొంగతనం జరిగిన పరిస్థితిని గమనించి అనుమానం ఉన్న చోటేల్లా శోధిం చారు.. ఎస్ఐ రాజారెడ్డి మాట్లాడుతూ ఎవ్వరైనా ఊర్ల కు వెళ్తూంటే సమాచారాన్ని తమకు అందించాలని, అలాగే చోరి జరిగిన పరిస్థితిని గమనిస్తే ఇంటి పరిసరాలు తెలిసిన వారే ఇలా చోరీలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోందని, త్వరలో ఈ చోరీలను ఛేదిస్తామన్నారు.

రాజకీయాలకు అతీతంగా.. సంక్షేమ పథకాలు

- సచివాలయాలు దేశానికే అదర్శం : ఎమ్మెల్యే శిల్పా

2లో

అరునెలలుగా పాలకమండలి లేని యాడు చెక్‌పోస్టుల్లో తనికీలు నామమాత్రమే..

కోవెలకుంట్ల,సెప్టెంబరు 12,ప్రభాతవార్త : రాష్ట్రంలో అదికము లేక పోతేనో లేక అయా యాడు పరిదిలోని శాసన సభ్యులు ప్రతిపక్షానికి చెందిన వారైతే మర్కెట్ కమిటిలకు చైర్మన్ ఎంపికలు అలశ్యము కావడము లేక పెండింగులో ఉంచడము జరుగుతుంది.కాని ఏకంగా ఏరాష్ట్రంలో లేని విదంగా 151చీట్లు సాదించి అదికారము చేపట్టిన రాష్ట్రంలోని నంద్యాల జిల్లాలోని నాల్గు యాడ్లకు చైర్మన ఎంపిక జరుగక పోవడముతో అయా యాడు పరిదిలోని చెక్ పోస్టుల్లో తనికీలు కూడా నామమాత్రము జరుగుతుండములో ప్రభుత్వం అదాయానికి బారీ గండి పడుతుంది,అనాల్గు ఏవంటే ఇటీవల నూతనంగా ఏర్పాటు చేయబడిన జిల్లా కేం ద్రము అలాగే అళ్లగడ్డతో పాటు జిల్లాలోనే అదాయం సాదించడము మొదటి స్థానములో నిలిచిన కోవెలకుంట్లకు, అలాగే నియోజక వర్గ కేంద్రమైన

బనగానపల్లె చైర్మన్ పోస్టు కూడా రెండు నెలల క్రితము ఖాళీ అయింది.ముఖ్యంగా అదాయ వనరుల్లో మేటిగా నిలిచిన కోవెలకుంట్లకు జనవరి చివరి నుండి చైర్మన్ లేక పోవడము చాలా విచారము. గతంలో దీనితో పరిదిలో దొర్నిపాడు ఉయ్యాలవాడ మండలాలు ఉండేవి అవి నియో జక పునర్‌విభజన పున్యమా అంటు అళ్లగడ్డలోకి విలీనము కావడము జరిగింది.దీనితో కేవలము కోవెలకుంట్ల,సంజామల, కొలిమిగుండ్ల మండలాలు మాత్రమే మిగిలాయి.దీనితో అదాయం అంతంత మాత్రమే ఉంది.దీనికి తోడు చైర్మన్ లేక పోవడముతో చెక్ పోస్టుల వద్ద ఇష్టా రాజ్యము అయిందనే అరోపనులు ఉన్నాయి. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన పిదప కొంతకాలం వరకు చైర్మన్ ఎంపిక ప్రక్రియ జరుగ లేదు. అనంతనము స్వర్గీయ మాజీ ఉపముఖ్యమంత్రి మనుమడు బివి.నాగార్జునరెడ్డిని చైర్మన్‌గా ఎంపికచేశారు. అయితే అలశ్యముగా ఎంపిక చేయడముతో మొదటి సంవత్సము కొద్ది నెలలకే ముగిసింది. అనంతరము రెండవ సంవత్సరము కూడా రెనివల్ చేశారు. అయితే గత తెలుగు దేశం ప్రభుత్వం హయాములో చైర్మన్‌ను ఎంపిక చేస్తే రెండు సంవత్సరాలు కొనసాగే వారు అనంతరము రెనివల్ కూడా మరో ఏడాది పొడించేవారు. కాని వైసిపి అదికారము చేపపట్టిన పిదప దానిని ఏడాదికి కుదించారు. అది కూడా ఎంపిక ప్రక్రియ సహా అంటే అరుమాసాలు పట్టుతుందనే అరోపనులు ఉన్నాయి.దీనితో ఎంపికైన చైర్మన్ మొదటి సంవత్సరము అదిగో ఇదిగో అనే లోపే ముగుస్తుంది., అనంతరము మరోమారు ఎంపికను సాగదీయడము అది కాస్త రెండు మూడు నెలలు గడుస్తుంది. దీనితో పుణ్య కాలం గడిచి పోతుందనే విమర్శిలు ఉన్నాయి,ఇక్కడ జరిగింది కూడా అదే నాగార్జునరెడ్డి రెనివల్ ముగిసి దాదాపు 7 మాసాలు గడుస్తున్నా మరో వ్యక్తి ఎంపిక కోసం శాసన సభ్యులు ప్రతిపాదనలు పంపిన కూడా నేటికి కుర్చీ పుల్ కాలేదు.దీనితో ఇక్కడ అరకొరగా వస్తున్న అదాయానికి గండి పడుతుందని అరోపనులు ఉన్నాయి. ఇప్పటికై మార్కెట్ యాడు కమీషనరు యాడు సౌలభ్యము దృశ్యము చైర్మన్ కుర్చీని మోక్షం కల్పించాలనిఅలాగే కోవెలకుంట్లతో పాటు నంద్యాల, అళ్లగడ్డ కమిటిలకు కూడా చైర్మన్ నియమించాలన ప్రజలు కోరుతున్నారు.

ఓట్ల కోసం మంటలు..!

(మొదటి పేజీ తరువాయి) కాగా ఈ సమస్యను మిడుతూరుకు చెందిన లబ్దిదారులు పలు దఫాలుగా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఎ్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. అయితే దాదాపు 27 ఏళ్ళ తరువాత సి.పి.యం.జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, ఓబులేషు ఆధ్వర్యంలో మిడుతూరు లబ్దిదారులకు మద్దతుగా ఈ సమస్య తెరపైకి వచ్చింది. వెంటనే పట్టా పాసు పుస్తకాల ఆధారంగా పొలాలను చూపించాలని సి.పి.యం.ఆధ్వర్యంలో ధర్నాలు, రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీంతో స్పందించిన తహాసిల్దార్ హామీ మేరకు దీక్షను విరమించారు. 5 మంది వి.ఆర్.ఓ.లు, 5 మంది వి.ఆర్.ఏ.లతో ప్రత్యేక కమిటీ ద్వారా అలగనూరు గ్రామ పరిధిలోని పొలాలకు వెళ్ళి సర్వే నిర్వహించి ప్రస్తుతం పొలాల్లో ఎవరున్నారు, ఎప్పటి నుండి ఉన్నారనే నివేదికను తయారు చేసి ఆర్.డి.ఓ.కు పంపుతామని తహాసిల్దార్ సిరాజుద్దీన్ అన్నారు. తరవాత ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమస్య పరిష్కారించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మరి సర్వే నివేదిక ఎప్పుడు వస్తుందో పొలాలు ఏ గ్రామస్తులకు దక్కుతాయో. ఎవరు నష్టపోకుండా రెండు గ్రామాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనకుండా సమన్యాయం పాటిస్తూ రాజకీయనాయకులు, రెవెన్యూ అధికారులు సమస్య పరిష్కారానికై కృషిచేయాల్సిన అవసరం వుంది. ఎందుకంటే మిడుతూరు చెందిన లబ్దిదారులకు తెలుగుదేశం పార్టీ మద్దతు తెలిపింది. ఇది అధికార ప్రతిపక్షాల సమస్యగా మారకుండా రెవెన్యూ అధికారులు చాకచక్యంగా వ్యవహారించి సమస్య పరిష్కారించాల్సిన అవసరం వుంది. లేదంటే ఈ సమస్యకు రాజకీయ రంగు తగిలి పరిస్థితి రంగు మారే ప్రమాదం వుంది.

రాజకీయాలకు అతీతంగా.. సంక్షేమ పథకాలు

నంద్యాల, సెప్టెంబర్ 12, ప్రభాతవార్తః రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను మాటచెప్పిన ప్రకారం ప్రతి పథకాన్ని నేరవేరుస్తు ప్రజల అశీస్సులు ఉన్నాయని రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని గోస్పాడు మండలం రాయపాడు గ్రామంలో 36వ రోజు గడప గడపకు మనప్రభుత ్వం కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, గ్రామ సర్పంచ్ రామేశ్వరమ్మల అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో సంక్షేమ పథకాలు అమలుజరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. కరోనా సమయంలో కూడ ప్రభుత్వం సంక్షేమపతకాలు అమలు చేసిందన్నారు. 2024లో తిరిగి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ప్రజలు ఎమ్మెల్యేకు తెలపడంతో ఉబ్బితబ్బిబు అయ్యారు గతంలో టిడిపి నాయకులు ఇచ్చిన ఒక హామి కూడ నేరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతూ దోచుకోవడమే పనిగా ఉండే వారని గ్రామాలను అభివృద్ధి చేయకుండా వదలివేశారని విమర్శించారు.ప్రజలఅశీస్సులు, దీవెనలు ముఖ్య మంత్రి వైయస్ జగన్‌కి అధికంగా ఉన్నాయి. రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని అత్యధిక మేజార్టీతో గెలిపించేందుకు ప్రజలు ఉత్సాహంగా ఉన్నారని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు రామ సుబ్బారెడ్డి, పరమేశ్వరుడు, విజయభాస్కర్, వెంకట సుబ్బారెడ్డి, చంద్రవుశేనయ్య,చిన్న వెంకటసుబ్బారెడ్డ, నాగజ్యోతిశ్వర్‌రెడ్డి, పెద్ద వెంకటసుబ్బారెడ్డి, ప్రభుత్వ అదికారులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

జగనన్న స్పోర్ట్స్ క్లబ్ యాప్ ద్వారాక్రీడాకారుల గుర్తింపు

: క్రీడాకారులు యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి – జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు.

కర్నూలు, సెప్టెంబర్ 12,ప్రభాతవార్త : జగనన్న స్పోర్ట్స్ క్లబ్ యాప్ ద్వారా రాష్ట్ర ప్రబుత్వం ప్రతిభ కలిగిన క్రీడాకారుల గుర్తించేందుకు చర్యలు తీసుకుంటోందని, క్రీడాకారులు యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు పేర్కొన్నారు .సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జగనన్న స్పోర్ట్స్ క్లబ్ యాప్‌ను జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి గారితో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామస్థాయి నుంచి క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రబుత్వం విప్లవాత్మక చర్యలు చేపడుతోందని, ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించడంతో పాటు వారిని వెలుగులోకి తీసుకురావడానికి 'జగనన్న స్పోర్ట్స్ క్లబ్‌ల పేరిట క్రీడాభివృద్ధికి శ్రీకారం చుట్టారని తెలిపారు.. జగనన్న స్పోర్ట్స్ క్లబ్‌లో విలేజ్ లెవెల్ స్పోర్ట్స్ క్లబ్, స్కూల్/కాలేజ్ లెవెల్ స్పోర్ట్స్ క్లబ్ లు రెండు రకాలుగా ఉంటాయని అన్నారు. ప్రతి క్లబ్ లో 5 మంది కమిటీ సబ్యులు ఉంటారని విలేజ్ లెవెల్ స్పోర్ట్స్ క్లబ్ లో ఊరికి సంబంధించిన పెద్ద మనుషులు కమిటీ సబ్యులుగా ఉంటారని, స్కూల్/కాలేజ్ లెవెల్ స్పోర్ట్స్ క్లబ్ లో అయితే ప్రిన్సిపాల్, హెడ్మాస్టర్ మరియు టీచర్లతో కమిటీ సబ్యులుగా ఉంటారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. స్కూలు మరియు కళాశాలలో ప్రతి యొక్క విద్యార్థి యాప్ ద్వారా వారికి నచ్చిన క్రీడలలో రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి రంగా రెడ్డి ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. (ఈ కార్యక్రమంలో సెట్కుర్ సిఈఓ రమణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వీక్లీ బెస్ట్ పర్ఫార్మెన్స్ ప్రశంసాపత్రం

: ఆదోని ఒకటవ పట్టణ పోలీసు కానిస్టేబుల్ కు అందజేసిన.. : జిల్లా ఎస్పీ సిద్దార్థ్

కర్నూలు, సెప్టెంబర్ 12,ప్రభాతవార్త : ఆదోని ఒకటవ పట్టణ పోలీసుస్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్.హాజీ బాషా (పీసీ.2593) ను వీక్లీ బెస్ట్ పర్ఫార్మెన్స్ కు ఎంపిక చేసి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. ఆదోని 3 టౌన్ పోలీసుస్టేషన్ (క్రైం నం 90/2022 యు/ఎస్ 457, 380 ఐపీఎస్) పరిధిలోని జబ్బార్ జ్యూవెలరీ షాపులో జరిగిన దింగతనం కేసులో 3 నిందితులను గుర్తించి, సోత్తును రికవరీ చేశారు.ఇందులో 1,250 గ్రాముల బంగారు ఆభరణాలు(రూ.62 లక్షల 50 వేలు విలువ)13 లక్షల డైమాండ్ జ్యూవెలరీ10 కేజిల 100 గ్రాముల విలువైన వెండి ఆభరణాల(రూ.8 లక్షల 50 వేలు)ను రికవరి చేయడంలో అంకితభావంతో చేసిన కృషికి కానిస్టేబుల్ ఎస్.హాజీ బాషా ను జిల్లా ఎస్పీ అభినందించారు. విధి నిర్వహణలో ప్రతిభ ను గుర్తించి , ప్రోత్సాహకంగా అవార్డులను అందజేస్తే వారిలో మరింత ఉత్సాహం పెరిగి, ఇంకా నిబద్ధతతో విధులు నిర్వహిస్తారని, వారిని మరింత చైతన్యవంతుల్ని చేసే ఉద్దేశ్యంతో జిల్లాలో బెస్ట్ వీక్లీ పర్ఫార్మెన్స్ ప్రశంసా పత్రాలను పోలీసు సిబ్బందికి అందజేస్తున్నామని జిల్లా ఎస్పీ గారు సోమవారం తెలిపారు.పోలీసు సిబ్బందిలో ఉన్న ప్రతిభను గుర్తించి ఇలాంటి అవార్డుల ను అందజేయడం చాలా సంతోషంగా ఉందని ఈ సంధర్భంగా ప్రశంసా పత్రం అందుకున్న ఎస్.హాజీ బాషా (పీసీ 2593) జిల్లా ఎస్పీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియ జేశారు.

తహసీల్దార్ కార్యాలయం వద్ద స్కీమ్ వర్కర్ల ధర్నా

బనగానపల్లెరూరల్, సెప్టెంబర్12, ప్రభాతవార్త: బనగానపల్లె తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ఏఐటీయుసీ నేతలు స్కీమ్ వర్కర్లతో కలిసి ధర్నా నిర్వహించారు.సీపీఐ నాయకులు సంజీవులు,శివయ్య,ఏఐటీయుసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బాలకృష్ణ,సుంకయ్య తదితరుల ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ స్కీమ్‌ల్లో పనిచేస్తున్న వారు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సంజీవులు, శివయ్య, బాలకృష్ణ,సుంకయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.న్యాయబద్ధంగా వారికి తాము డిమాండ్ చేసిన విధంగా వేతనాలు పెంచాలని మరియు స్కీమ్ వర్కర్ల న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల యూనియన్ నేతలు లక్ష్మిగుర్రమ్మ,వేదావతి, జాహ్నవి, స్కావెంజర్ యూనియన్ నేత మేరీ,ఏఐటీయుసీ కుళాయిస్వామి,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అవాంఛనీయ సంఘటనలు జరకుండా చర్యలు తీసుకోవాలని

గోనెగండ్ల సెప్టెంబరు 12 ప్రభాతవార్త : గ్రామాలలో అల్లర్ల,అవాంఛనీయ సంఘటనలు జరకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని ఆదోని డీఎస్పీ వినోద్‌కుమార్,సీఐ మంజూనాథ్ అన్నారు.సోమవారం గోనెగండ్ల పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు.రికార్టులను పరిశీలించారు.సంతృప్తి వ్యక్తం చేశారు.ఎస్ఐ మోహన్ కిశోర్‌రెడ్డికి వారు సూచనలు,సలహాలను అందజేశారు. గ్రామాల పై ప్రత్యేక నిఘా ఉండాలని ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరిగినప్పటికి ఎదుర్కొనెందుకు పోలీసులు సిద్దంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఎఎస్ఐ తిమ్మారెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

కోసిగి-పల్లెపాడు రోడ్డుకు మోక్షం ఎప్పుడు..

– శిధిలావస్తులో ప్రధాన రహదారి..

కోసిగి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త : మాలపల్లి నుండి పల్లెపాడు మీదుగా కోసిగికి ఉండే ప్రధాన రహదారికి మోక్షం ఎప్పుడు కలుగుతుందోనని, రహదారి అంతా శిధిలావస్తుకు చేరుకుని ప్రమాదాలకు నిలయంగా మారిందని సిపియం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు అన్నారు.. సోమవారం మండల సిపియం నాయకులు రాముడు, వీరేష్‌లతో కలసి ఆయన కోసిగి పల్లెపాడు ప్రధాన రహదారిని పరిశీలించారు.. కోసిగి నుండి పల్లెపాడు మీదుగా ఉన్న పది కిలోమీటర్ల మేరకు ప్రధాన రహదారి మొత్తం శిధిలావస్తుకు చేరి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కల్గిస్తున్న నేపథ్యంలో సిపియం పార్టీ తరుపున పర్యటన చేపట్టారు.. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు, రాముడు, వీరేష్‌లు మాట్లాడుతూ పల్లెపాడు, కోసిగి ప్రధాన రహదారి గత 20 సంవత్సరాల నుండి ఇలానే శిధిలావస్తుకు చేరుకుందన్నారు.. ప్రస్తుతం పది కిలోమీటర్ల మేరకు రోడ్డు అంతా గుంతలమయమయిందన్నారు.. దీంతో వాహనాలు వెళ్లాలంటే వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ముఖ్యంగా ఆర్టీసి బస్సులు ఈ దారి వెంబడి రాలేక పోతున్నాయని, దీంతో ప్రయాణికులు ఇబ్బందుల పాలవుతున్నారన్నారు.. ప్రభుత్వాలు ఎన్ని మారినా కూడా ఈ రోడ్డు పరిస్థితి మాత్రం మారడం లేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టి రోడ్డును బాగుచేయాలని డిమాండ్ చేసారు..

రెండు బైకులు ఢీ-ఒకరు మృతి

పత్తికొండ,సెప్టెంబరు 11,ప్రభాతవార్త : పట్టణ శివారులోని కర్నూలు రోడ్డులో ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీకొనడంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. దూదేకొండ గ్రామానికి చెందిన శేఖర్, పందికోన గ్రామానికి చెందిన చాకలి రాజులు ఇద్దరు ఎదురెదురుగా బైక్‌లు ఢీకొనడంతో చాకలి రాజు(25) మృతిచెందడం జరిగింది. ప్రభుత్వ ఆసు పత్రిలో సిపిఐ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య,జిల్లా సమితి సభ్యులు కారన్న, మండల సహాయ కార్యదర్శి మునిస్వామిలు వున్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం : గుడిసె క్రిష్ణమ్మ

ఆదోని,సెప్టెంబరు 12,ప్రభాతవార్త : తెదేపా కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటామని టిడిపి మాజీ ఇంచార్జ్, రాష్ట్ర మాజీ ఫుడ్ కమీషన్ మెంబర్ గుడిసె క్రిష్ణమ్మ,టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు అన్నారు. సోమవారం కల్లుబావిలోని బిసి కాలనీలో టిడిపి కార్యకర్త ఈరన్న అనారోగ్యంతో మరణించారన్న విషయం తెలుసుకున్న గుడిసె క్రిష్ణమ్మ అక్కడికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కురుకుంద ఈరన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అలాగే మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం చేశారు. ఈమె వెంట సిపిఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కల్లుబావి రాజు,వెంకటేష్,బసాపురం పరుశురాం,ఎస్ఎఫ్ఐ వెంకటేశులు తదితరులున్నారు.

వ్యాధుల పట్ల అప్రమ్తంగా ఉండాలి

బనగానపల్లెరూరల్,సెప్టెంబర్12,ప్రభాతవార్త: ప్రస్తుత వర్షాకాలంలో దోమలు పెరిగిపోయి ప్రజలు వ్యాధుల బారినపడుతున్నారని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివశంకరుడు తెలిపారు.సోమవారం టంగుటూరు గ్రామానికి చెందిన తేళ్లపూరి చిన్న బాలాజీ కుమారుడు విజయ్‌ప్రకాష్ డెంగ్యూ చికిత్స అనంతరం గ్రామానికి తిరిగి వచ్చారు.టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మరియు సిబ్బంది బాలుడు విజయ్‌ప్రకాష్ ఇంటికి వెళ్లి అతన్ని పరామర్శించారు.దోమలు కుట్టకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని,బాలుడికి శరీరమంతా కప్పి ఉండునట్లు దుస్తులు వేయాలని వారు సూచించారు.వారి ఇల్లు మరియు పరిసర ప్రాంతాల్లో దోమల మందు పిచికారి చేయించారు.గ్రామంలోని మురుగు కాలువ నందు యాంటీ లార్వా పిచికారి మందు చేయించారు.వివిధ వీధుల్లో డాక్టర్,సిబ్బంది ప్రజలతో మాట్లాడుతూ వారి పరిసరాల్లో నీటి నిలువ ఉండకుండా చూసుకోవాలని,నీటి తొట్లను వారానికి ఒకసారి శుభ్రపరుచుకోవాలని,పాతటైర్లు,డబ్బాలు,కొబ్బరిచిప్పలు మొదలగునవి ఇంటి పరిసరాల్లో ఉండకుండా చూసుకోవాలని ఆయన సూచించారు.ఆరోగ్య కార్యకర్తలు 20మందికి రక్తపరీక్షలు నిర్వహించారు.గ్రామంలో దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని ఆరోగ్య కార్యకర్త రఘునాథరెడ్డి మరియు గ్రామ కార్యదర్శికి సూచించారు.ఈ కార ్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకుడు కె.మద్దయ్య,ఏఎన్ఎం దస్తగిరమ్మ,ఆశావర్కర్లు వెంకటలక్ష్మమ్మ,పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

బాదుడే బాదుడు కార్యక్రమం

– మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత

కల్లూరు,సెప్టెంబర్12,ప్రభాతవార్త: కల్లూరు అర్బన్ 26వ వార్డు రాజీవ్ కాలనీ సుంకులమ్మ గుడి దగ్గర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే,టీడీపీ ఇన్‌చార్జ్ గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల పై ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజల పై పన్నుల భారంతో బాదుడే బాదుడు తప్పా అభివృద్ధి శూన్యమని ఆమె విమర్శించారు.చెత్త,ఆస్తి పన్ను పేరుతో ప్రజల నడ్డి విరుస్తుందని ఆమె పేర్కొన్నారు.అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలు కొద్దిగా ఓపిక పట్టాలని ఆమె సూచించారు.రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుస్తుందని ఆమె చెప్పారు.ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ బీసన్న,రవి,శ్రీను, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ,కాసాని మహేష్ గౌడ్,మధు,గంగాధర్ గౌడ్,ఎన్.వి.రవికృష్ణ,రవిప్రకాష్‌రెడ్డి ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన- ఎమ్మెల్యే శ్రీదేవి

పత్తికొండ,సెప్టెంబర్12,ప్రభాతవార్త: ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు.సోమవారం మండలంలోని కోతిరాళ్ల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికి వెళ్లి వివరించినట్లు ఆమె పేర్కొన్నారు.గ్రామ ప్రజలు కొందరు మా కాలనీలో సీసీ రోడ్డు,కుళాయిలు ఏర్పాటు చేయాలని,కొత్తగా నిర్మించుకునే ఇళ్లకు బిల్లులు మంజూరయ్యేలా చేయాలని వారు ఎమ్మెల్యే కోరడంతో వెంటనే ఆమె స్పందిస్తు ఆ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆమె అధికారులకు సూచించారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ప్రభుత్వానికి మంచి ఫలితాలు వస్తున్నాయని,ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలయ్యేందుకు జగనన్న సచివాలయ,వలంటరీ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు.అలాగే బిసిలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి వారికి సముచిత స్థానం కల్పించారన్నారు.వైసీపీ ప్రభుత్వంలో పదవుల్లో అన్ని కులాలకు సముచిత స్తానం కల్పించడం జరిగిందన్నారు.సమస్యల పై సచివాలయానికి వచ్చే ప్రజలతో సచివాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను పరిష్కారమయ్యే విధంగా చూడాలన్నారు.ప్రజలను ప్రేమగా,ఆప్యాతతో పలకరించి ఎమ్మెల్యే వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజనయ్య,ఎంపిపి నారాయణదాస్,వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు,ఎంపిటిసి కృష్ణారెడ్డి,గాంధీరెడ్డి, మల్లికార్జునరెడ్డి,హోసూరు ఎంపిటిసి నెట్టేకల్,బలరాముడు,ఆవుల మధు,వెంకటేష్,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను సత్కరించిన గుండం శేషిరెడ్డి

బనగానపల్లెరూరల్,సెప్టెంబర్12,ప్రభాతవార్త: బనగానపల్లె మండల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన బి.రామకృష్ణను వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి సోమవారం మర్యాదకపూర్వకంగా కలుసుకున్నారు.గుండం శేషిరెడ్డి తహసీల్దార్ రామకృష్ణను తగిన రీతిగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.బనగానపల్లె మండల అభివృద్ధికి వారి వంతు సహకారం అందించాలని గుండం శేషిరెడ్డి తహసీల్దార్ రామకృష్ణను కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్‌వో వెంకట్రామిరెడ్డి,వైసీపీ నాయకులు కైప మొదుళ్ల ప్రతాప్‌రెడ్డి,పసుపల మాజీ సర్పంచ్ సన్నల జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీల్లో 98.44శాతం నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్

– ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

పత్తికొండ,సెప్టెంబరు 11,ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 98.44శాతం హామీలను అమలు చేశారని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. వైఎస్సార్ కళ్యాణమస్తు,షాదీతోఫా ప్రకటించడంతో సోమవారం పట్టణంలో ముస్లిం మైనార్టీ,ఎస్‌సి,ఎస్‌టి,బిసిల ఆద్వర్యంలో సిఎం జగన్ చిత్రపటానికి ఎమ్మెల్యే శ్రీదేవి పాలాభిషేకం చేశారు. ముందుగా స్థానిక పోస్టాఫీసు వద్దనున్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి నెలలో ఏదో ఒక సంక్షేమ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ సిఎం జగన్ పండుగ వాతావరణాన్ని కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము దీపిక,ఎంపిపి నారాయణదాస్,మాజీ ఎంపిపి నాగరత్నమ్మ, జిల్లా,మండల నాయకులు,మండల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,మాజీ సర్పంచ్‌లు,వార్డుమెంబర్లు, కార్యకర్తలు పాల్గొనా ్నారు.

పిల్లిగుండ్ల ప్రధానోపాధ్యాయురాలి దాతృత్వం

– స్వతం డబ్బుతో 1.50 సెట్ల స్థలాన్ని కొని స్కూల్ కు విరాళంగా ఇచ్చిన వైనం

గోనెగండ్ల సెప్టెంబరు 12 ప్రభాతవార్త : మండల పరిధిలోని పిల్లిగుండ్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ఆటస్థలం లేక పోవడంతో పిల్లలు ఇబ్బందులు పడేవారు దీన్ని గుర్తించిన పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలతో సిపిఐ,ఏఐటియుసి నాయకులు

వెల్దుర్తి,సెప్టెంబర్12,ప్రభాతవార్త : అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అశుతోష్ మిశ్రా కమిటీ ప్రకారం రూ.21వేల రుపాయలు వేతనాలు పెంచాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం అంగన్‌వాడీవర్కర్లు,హెల్పర్లతో కలిసి సిపిఐ,ఏఐటియుసి నాయకులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారాన్ని కోరుతూ భవిష్యత్‌లో ఉద్యమాలు చేపడతామన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమ డిమాండ్లను పరిష్కరించాలన్నారు.అనంతరం వారు తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. సిపిఐ మండల కార్యదర్శి కృష్ణ,నాయకులు గిరిబాబు,డి.రాజు,బాలరాజు, చిన్న మాదులు అంగన్‌వాడీ వర్కర్లు,హెల్పర్ల సంఘం నాయకులు రామ లక్ష్మమ్మ, లక్ష్మీదేవి,వరలక్ష్మీ,సరస్వతి,రాధ,షబానా,ఆశ రాణి పాల్గొన్నారు.

నిత్యావసవస్తువులు నగదు పంపిణీ

నిత్యావసరవస్తువులు పంపిణీ చేస్తున్న ఖాదర్‌బాషతో హారిసింహానాయుడు,దివాన్,ఈశ్వరయ్య

వెల్దుర్తి,సెప్టెంబర్12,ప్రభాతవార్త : మండలంలోని ఎస్.బోయినపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన తల్లి,కుమార్తెల స్థితిగతులను ప్రభాతవార్తలో కాటువేసిన కాలంతో చిన్నాభిన్నమైన ఓ కుటుంబం శీర్షికన కథనం వచ్చిన విషయం తెలిసిందే.ఈ కథనానికి స్పందించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖాదర్‌బాష,హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ కమిటీ సభ్యులతో కలిసి సొసైటీ కార్యాలయంలో సోమవారం ఆ తల్లి,కుమార్తెలను పిలిపించి తమ వంతుగా కొంత నగదును,నిత్యావసరవస్తువులను అందజేశారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు,కమిటీ సభ్యులు సినీనటుడు దివాన్‌వలి,ఈశ్వరయ్య,అంజి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో బిసి,ముస్లిం మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిసి, ముస్లిం మైనార్టీ నాయకులు

బనగానపల్లె రూరల్,సెప్టెంబర్12,ప్రభాతవార్త: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో బిసి,ముస్లిం మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని వైఎస్సార్‌సీపీ బిసి,ముస్లిం మైనార్టీ నాయకులు పేర్కొన్నారు.సోమవారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదేశాల మేరకు కళ్యాణమస్తు,షాదీ ముబారక్ పథకంను అక్టోబర్ నెల నుంచి అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించడంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి బిసి,ముస్లిం మైనార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులు అబ్దుల్ ఫైజ్,ఎవరెస్ట్ బాబు,సైకిల్‌షాపు మహబూబ్ వలి,డాక్టర్ మహమ్మద్ హుస్సేన్‌లు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల పక్షపాతి మన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని,గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 98శాతం నెరవేర్చడం జరిగిందని వారు తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వారు పేర్కొన్నారు.ఎవరైనా రాజకీయ నాయకులు అధికారం కోసం అమలుకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత తుంగలో తొక్కే నాయకులను మనం చూస్తున్నామని కాని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే అన్నారు.రెండు సంవత్సరాల తోపాటు కరోనా వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగాలేకపోయినప్పటికి కూడా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని వారన్నారు. అయితే టీడీపీ పార్టీ ముస్లిం పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని షాదీ ముబారక్ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం తీసివేసిందని ప్రజలకు అసత్యప్రచారాలు చేయడం జరిగిందన్నారు.ఈనాడు వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ప్రకటనతో టీడీపీ పార్టీ నోరుమూసుకుని ఉందన్నారు. గతంలో టీడీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలకు మంత్రి పదవిని కూడా ఇవ్వలేని ఈ టీడీపీ పార్టీ వైఎస్సార్‌సీపీని విమర్శించ డం హాస్యస్పదంగా ఉందని వారు తెలిపారు.నారా లోకేష్‌ను ఎమ్మె ల్సీ చేసి ఐటీశాఖ మంత్రిగా చేసిన చంద్రబాబు నాయుడు ముస్లింల లో ఒకరిని ఎమ్మెల్సీగా చేసి మైనార్టీ శాఖ మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేకపోయారన్నారు.వైసీపీ ప్రభుత్వం శాసన మండలిలో ముస్లిం మహిళలకు చోటు కల్పించడమే కాకుండా ముస్లిం మైనార్టీ సోదరులకు సముచిత స్థానం కల్పించినట్లు వారు పేర్కొన్నారు.టీడీపీ పార్టీ తీరు మార్చుకోవాలని వారు పేర్కొన్నారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా మళ్లీ కూడా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి అవుతా రని వారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రాంమోహన్‌రెడ్డి,ఎంపిటిసి ఖాతున్ బీ,సజ్జాద్ హుస్సేన్,6వ వార్డుమెంబర్ కుమ్మరి సురేష్,ప్రిన్స్ టైలర్ బాషా,కరీం,ఖానిక్,టైలర్ ఉసేన్‌సా,సబ్జాన్,మురుజా,లియాఖాత్, మహేది,మెకానిక్ అబేద్, అబ్బాస్,సాజిద్ హుస్సేన్,హైదర్ నవాజ్, సాజిద్,మాలి,గౌస్‌పీర్, చూరి బుడ్డి,పూలబాషా తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళల సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వైసిపి నాయకులు

దేవనకొండ,సెప్టెంబరు 11,ప్రభాతవార్త : పేద మహిళల సాధికారతే ప్రభుత్వ ధ్యేయమని జడ్‌పిటిసి కిట్టు,వైసిపి మండల కన్వినర్ మల్లికార్జున,ఎంపిపి లక్ష్మీదేవి భర్త లుముంబా,వైసిపి యువ నాయకులు శాంతికుమార్‌లు అన్నారు. సోమవారం దేవనకొండలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కళ్యాణమస్తు,షాదీతోఫాను ప్రారంభించిన సందర్భంగా వెలుగు కార్యాలయంలో మహిళలతో కార్యక్రమం నిర్వహించి వైసిపి కార్యాలయంలో సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీ వర్గాలకు,భవన కార్మికుల కుటుంబాలకు వర్తింపచేస్తూ పేద ఆడపిల్ల కుటుంబాలకు సర్కారు బాసటగా గౌరవప్రదంగా వివాహం జరిపించేందుకు తోడ్పాటుకు అక్టోబరు 1 నుంచి వైఎస్సార్ కళ్యాణమస్తు,షాదీతోఫాతో ఇచ్చిన హామీల్లో 98.44శాతం అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం రమేష్,నాయకులు కందనాతి రంగన్న,కబీర్,ఎల్‌కె శీను,మద్దిలేటి,శంకరయ్య,శ్రీరాములు,సురన్న,రాముడు,శ్రీనివాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో ఓపిడి బ్లాక్ నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

ఆసుపత్రి భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

నంద్యాల హాస్పటల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్తః నంద్యాల జిల్లా అయిన సందర్భంలో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో నంద్యాల జిల్లా ప్రభుత్వాసుపత్రిలో నూతనంగా దాదాపు రూ.5 కోట్లతో నిర్మిస్తున్న ఆసుపత్రి అదనపు బ్లాక్‌ను పరిశీ లించారు. నాణ్యతతో ఎలాంటిలోటు పాట్లు రాకుండా కట్టడాలు శాశ్వతంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాకు మెడికల్ కళాశాల కూడ మంజూరైనందున 495 కోట్లతో మెడికల్ కళాశాల పనులు కూడ ముమ్మరంగా కొనసాగుతున్నాయన్నారు. వచ్చే సంవత్సరం నంద్యాల మెడికల్ కళాశాలలో అడ్మిషన్లు జరుగుతాయన్నారు. మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఉన్న ఈజిల్లా ఆసుపత్రిని ఇప్పటికే పలు విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. పేద ప్రజల కోసం కార్పొరేట్ ఆసుపత్రులు తలదన్నేవిధంగా ప్రభుత్వ ఆస్పుత్రిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వాస్పుత్రిలోని ప్రతివిభాగాన్ని తనిఖీచేశారు. జరుగుతున్న పనుల నాణ్యతపై పరిశీలించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ శేషారత్నం, డాక్టర్లు, వైసీపీ నాయకులు దేశం సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

18న ఇంటర్ ఉత్తీర్ణులకు జాబ్‌మేళా

నంద్యాల విద్య, సెప్టెంబర్ 12, ప్రభాతవార్తః ఇంటర్మీ డియట్ విద్యామండలి ఎపీ సమాచార సాంకేతిక అకాడమీ అధ్వర్యంలో 2021-22 సంవత్సరంలో ఇంటర్మీడియట్ 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారికి ఈనెల 18న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఆర్ఐఓ గురువయ్యశెట్టి, డివిఇఓలు జమీల్‌పాషా, పగిడి రామన్‌లు తెలిపారు. ఈనెల 18న తాండ్రపాడులో గల పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలో జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుంది. అన్‌లైన్ ద్వారా ఈపరీక్షలు నిర్వహిస్తారు. ఉత్తీర్ణులైన వారికి ఏడాది ఇంటర్‌షిప్ అనంతరం ఉద్యోగం, బిట్స్‌ఫిలానిలో ఉన్నత చదువులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఏపీ నైపుణ్యతాభివృద్ధి సంస్థల సహకారంతో ఇంటర్ విద్యార్థులు, హెచ్‌సిఎల్‌లో ఉద్యోగంతో పాటు బిట్స్‌ఫిలానిలో చదివే అవకాశం లభించడం విశేషం. అన్‌లైన్ ద్వారా పరీక్షకు కేరిర్ అప్‌ట్యూడ్ పరీక్ష నిర్వహిస్తారు. వీరికి సంబంధించి కాంప్యూటిట్‌లో 10 మార్కులు, లాజిలక్ రీజనింగ్‌లో 10 మార్కులు, వెర్బల్ 10 మార్కులుంటాయన్నారు. ప్రతివిభాగం నుంచి 4 మార్కులు సాధించిన విద్యార్థులకు నిర్దేశిత అంశంపై వ్యాసరచన పోటీ ఉంటుందన్నారు. ఈమేళాకు హాజరయ్యే విద్యార్థులు పదవతరగతి, ఇంటర్ మార్కులిస్టు, అధార్‌కార్డు జిరాక్స్‌కాఫీలు, పాస్‌ఫోర్టుసైజు పోటోలు తీసుకురావాలన్నారు. ఈఅవకాశాన్ని కర్నూలు, నంద్యాల జిల్లాలోని విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

జగనన్న కాలనీలో నీటికష్టాలు తీర్చండి

వినతిపత్రం అందచేస్తున్న లబ్దిదారులు

తుగ్గలి,సెప్టెంబరు 11, ప్రభాతవార్త : మండల కేంద్రమైన తుగ్గలిలోని జగనన్న కాలనీలో లబ్దిదారులకు ఇల్లు నిర్మించుకునేందుకు నీటికష్టాలు వెంటాడుతున్నాయని లబ్దిదారులు ఆవేదన చెందుతున్నారు. సోమవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని తహశీల్దార్ భవనం నందు స్పందన కార్యక్రమంలో లబ్దిదారులు ఇంచార్జ్ తహశీల్దార్ నిజాముద్దీన్‌కు నీటికష్టాలను తీర్చాలని వినతిని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న కాలనీలో నూతన గృహాలు నిర్మాణానికి అవసరమైన నీటిని దగ్గర లేకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. కాలనీకి దగ్గరలో నీరు లేక ద్విచక్ర వాహనాలపై బాడుగ ఆటోలో రూ.300 వెచ్చించి తెచ్చుకోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు నిర్మాణం పూర్తి దశలో ఉన్నాయని కూరింగ్ చేసుకునేందుకు సరిపడా నీళ్లు లేక తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. అధికారులు గమనించి తమకు నీటికష్టాన్ని తీర్చాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్దిదారులు పాల్గొన్నారు.

గోనెగండ్లలో రైతుల 300 మీటర్ల కేబుల్ వైర్ దొంగతనం

గోనెగండ్లలో రైతులు కేబుల్ వైర్ దొంగ తనం జరిగి విషయంను వివరిస్తున్న దృశ్యం

గోనెగండ్ల సెప్టెంబరు 12 ప్రభాతవార్త : మండల కేంద్రమైన గోనెగండ్లలోని వీవర్స్‌కాలనీ దగ్గర ఉన్న పంట పొలాల్లో ఉన్న విద్యుత్ బోర్లకు చెందిన 300మీటర్ల కేబుల్ వైర్ దొంగల దొంగలించినట్లు బాధితరైతులు వీరభద్రి,దరగల అల్లాబకాష్ తెలిపారు.జరిగిన దొంగతనం పై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.వారు మాట్లాడుతూ గ్రామ శివార్లలోని పంట పోలాలోని విద్యుత్ మోటర్లకు చెందిన వైర్‌ను దొంగలు పథకం ప్రకారం దొంగలిస్తున్నారని తెలిపారు.దీంతో గ్రామ శివార్లలోని ఇండ్లలో ఉన్న వారు కూడా ఆందోళన చెందుతున్నారని వారు తెలిపారు.కేబుల్ వైర్ దొంగతన కారణంగా పంటకు కావలసిన నీటిని అందించిలేక పోతున్నామని దీంతో పోలాల్లో సాగు చేసిన ఉల్లి,మిరప,కొత్తిమీర,తదితర పంటలు ఎండిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తన ఇంటోలో ఉన్న రెంజర్ సైకిల్ కూడా దొంగలు దొంగలించారని బీసీ కాలనీ కి చెందిన ఖలీల్ అనే వ్యక్తి తెలిపారు.పోలీసులు వెంటనే దొంగలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని మండల రైతులు కోరారు.

ఇంగళదహాల్,హెబ్బటం ఎస్ఎఫ్ఐ పాఠశాల కమిటీలు ఏర్పాటు

:- మద్యాహ్న భోజనం తనిఖీ చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

హొళగుంద,సెప్టెంబరు 12,ప్రభాతవార్త : మండలంలోని ఇంగళదహాల్,హెబ్బటం గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ పాఠశాలల కమిటీలు మండల అధ్యక్షులు గురుప్రసాద్ అధ్యక్షతన నిర్వహించి జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున,మండల కార్యదర్శి పరమేష్‌లు కమిటీలను ఎన్నుకున్నారు. అనంతరం జిల్లాసహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా విద్యావ్యవస్థలో అనేక మార్పులు చేస్తున్నారు కానీ పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించడంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 25వేల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఇప్పటివరకు ఏ మాత్రం భర్తీ చేయకుండ కాలయాపన చేస్తున్నారని అమ్మఒడి అని చెప్పి ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తరువాత ఒక మాట ఇవ్వడం ప్రభుత్వ విఫలం అని ప్రశ్నించారు. లేనిపోని షరతులు పెట్టి పూర్తిస్థాయిలో అమ్మఒడి అందించలేకపోతున్నారని ఆరోపించారు. అనంతరం పాఠశాలలో మద్యాహ్న భోజనం తనిఖీ చేపట్టారు. ఇంగళదహాలు పాఠశాల అధ్యక్ష,కార్యదర్శిగా ఎసప్పా,సబీరతో పాటు 15మందితో కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి మహేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

నాడు-నేడు పథకం ద్వార పాఠశాలల అభివృద్ధి

:- ఎంపిటిసి సుంకన్న,పాఠశాల హెచ్ఎం మదన్‌మోహన్

భూమిపూజ చేస్తున్న అధికారులు

చిప్పగిరి,సెప్టెంబరు 11,ప్రభాతవార్త : నాడు-నేడు పథకం ద్వార పాఠశాలల రూపురేఖలే మారుతున్నాయని, వసతులు చూసి ప్రతిఒక్క పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపుటకు ఉత్సాహ పరుస్తున్నారని నేమకల్లు స్థానిక ఎంపిటిసి బుడ్డా సుంకన్న, పాఠశాల హెచ్ఎం డి మదన్‌మోహన్,విద్యాకమిటీ చైర్మన్ వీరేష్‌లు అన్నారు. సోమవారం నేమకల్లులో ఎస్‌సి కాలనీలో ఉన్న ఆది ఆంధ్ర పాఠశాలకు నాడు-నేడు పథకం ద్వార రూ.12లక్షల నిధులు మంజూరు అయిన సందర్భంగా కాంపౌండ్ వాల్ కట్టుటకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని ప్రభుత్వ సంకల్పంతో ఎలక్ట్రిసిటీ వస్తువులకు మరియు శుద్ధజలం ప్లాంట్‌కు పాఠశాల మరమత్తులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందనా న్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ లక్ష్మి,టీచరు షరీఫబీ,అంగన్‌వాడి టీచర్ బాలరంగమ్మ,గ్రామపెద్దలు ఆనంద్,నెట్టికల్,నెట్టి తదితరులు పాల్గొన్నారు.

వాలంటరీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

మాట్లాడుతున్న యంపిడిఓ

కోవెలకుంట్ల,సెప్టెంబరు 12,ప్రభాతవార్త : మండలంలో ఖాళీగా ఉన్న వాలంటరీపోస్టులకు రిజర్వేషన్ ప్రకారము దరఖాస్తులు చేసుకోవాలని యంపిడిఓ మహమ్మద్ దౌలా చెప్పారు. సోమవారము అయన విలేకర్లతో మాట్లాడుతూ మండల కేంద్రమైన కోవెలకుంట్ల-3లో ఎస్సి లకు,అలాగే అదే వార్డులో బిసి మహిళలకు రిజర్వు చేశారని చెప్పారు. అలాగే బిజినవేములకు బిసి మహిళకు, గుల్లదుర్తిలో ఓసి లకు, అదే గ్రామంలోమరోక వాలంటరీకి ఓసి మహిళకు, రేవనూరులో బిసి కేటాయించారని చెప్పారు.కావున అయా గ్రామాల్లోని అభ్యర్థులు అన్‌లైన్‌లో 14-9-2022నుండి 15-9-2022 సాయంత్రములోగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు మంజూరు చేయాలి

బండిఆత్మకూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్తః మండలంలోని అన్ని గ్రామాలలో పంచాయితీ కార్యాలయం అధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులకు గత 11 నెలల నుంచి వేతనాలు అందడం లేదని సోమవారం మండల కేంద్రమైన బండిఆత్మకూరులో పారిశుద్ధ్య కార్మికుల యూనియన్ నాయకులు ప్రకాష్, తిమ్మయ్య అధ్యక్షత సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో మురికి కాల్వల నుంచి రోడ్ల వెంట, ఇళ్ళ నుంచి చెత్తచేదారం తొలగించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలకు అరోగ్యాన్ని అందించే కార్మికుల వేతనాలు ఇవ్వకపోవడం కార్మికుల కుటుంబాలు రోడ్డునపడ్డాయన్నారు. పస్తులుండి గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేస్తున్నారన్నారు. సిఐటియు మండల కార్యదర్శి రత్నమయ్యమాట్లాడుతూ పారిశుద్ధ్యకార్మికుల వేతనాలు మంజూరు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు అమలుచేయాలని సెప్టెంబర్ 20న జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ధర్నా నిర్వహిస్తున్నామని పారిశుద్ధ్యకార్మికులందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో శ్రీనివాసులు, బాలచిన్నమ్మ, యేసేపు, మురళీ, శిఖామణి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న గ్రామ వాలెంటీర్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి

నందికొట్కూరు,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త: నందికొట్కూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఖాళీగా ఉన్న 8 గ్రామ వాలెంటీర్ పోష్టులకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి శోభారాణి ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు 14.09.2022 నుండి 15.09.2022 వరకు వెబ్‌సైట్ నందు నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు. అల్లూరులో 1,(జనరల్ 1), నాగటూరులో 2,(జనరల్ 1,ఎస్సీ జనరల్ 1), కొణిదేల-2లో 1(జనరల్ 1), శాతనకోటలో 2, (ఎస్సీ జనరల్ 2), వడ్డెమాను 1, (బి.సి.బి.మహిళ 1), మల్యాలలో 1, (బి.సి.బి జనరల్ 1) ఖాళీగా ఉన్నాయన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి, 30.04.2022 తేదీ నాటికి 18 సంవత్సరాలల పైన 35 ఏళ్ళ లోపు ఉండాలి, స్తానికులై ఉండాలని, కులం ధృవీకరణ పత్రం తప్పని సరిగా ఉండాలని ఆమె తెలిపారు.

ప్రభుత్వ సర్వజనశాల వైద్యశాలయందు సదరం క్యాంపు

కర్నూలు న్యూసిటి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్తః కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలల ఇటీవల సోషల్‌మీడియా, ఫెస్‌బుక్, పత్రికల్లో 19వ తేది సదరం క్యాంపు ఉందని కొందరు ట్రోల్ చేస్తున్నారు. అవన్నియు ఫెక్‌న్యూస్ అని అడిషనల్ డిఎం అండ్‌హెచ్ఓ అండ్ సూపరింటెండెంట్ నరేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. సదరం క్యాంపు కోసం స్లాట్ బుక్ చేసుకున్నవారు మాత్రమే హాజరుకావలేను. సదరం క్యాంపు కోసం మీ దగ్గరలో ఉన్న సచివాలయాల్లో మాత్రమే సదరం క్యాంపు ఎంట్రీ చేసుకోవాలి. సదరం క్యాంపు ఉన్నవారు మాత్రమే డే ట్ ప్రకారం సదరం క్యాంపుకు హాజరై వారియొక్క సర్టిఫికెట్లను మీసేవ సెంటర్ల, సచివాలయాల్లో తీసుకోవాల్సి ఉంటుంది. సదరం క్యాంపు సర్టిఫికెట్ల కొరకు కొందరు దళారులు సదరం సర్టిఫికెట్లు ఇప్పిస్తామని మోసపూరితాన్ని నమ్మవద్దని ఏవరైనా డబ్బులు అడిగినచో ప్రభుత్వ అధికారులకు కంప్లెంట్ ఇవ్వాండి.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి - ఎపిడి

పాధి పనుల గురించి అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బండిఆత్మకూరు, సెప్టెంబర్ 12, ప్రభాత వార్తః మండల పరిధిలోని జిసి పాలెం గ్రామ పంచాయితీ మజరా గ్రామమైన నెమళ్లకుంట చెంచుగూడెంను సోమవారం ఎంజిఎన్ఆర్ఈజిఎస్ అసిస్టెంట ప్రాజెక్టు డైరెక్టర్ యేసుదాసు సందర్శించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామి పథకంలో సంవత్సరం పొడుగునా పనిదినాలు కల్పిస్తామని ఈఅవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రేషన్‌కార్డు కలిగిన ప్రతిఒక్కరు ఉపాధిఫకంలో జాబ్‌కార్డు పొందవచ్చున్నారు. తద్వారా పనికోరే అవకాశం ఉంటుందన్నారు. అందువల్ల ప్రజలందరు ఎప్పుడైనా పనులు కల్పించాలని కోరేవారికి ఉపాధి పథకం ద్వారా పనికల్పిస్తామన్నారు. ఉపాధి కూలీలు ప్రతిఒక్కరు తమ బ్యాంకు అకౌంట్‌కు అధార్‌కార్డు అనుసంధానం చేయించుకోవాలన్నారు. అనుసంధానం చేసుకోవడం వల్ల ప్రభుత్వం నుంచి నేరుగా తమ అకౌంట్లలో డబ్బులు జమ అవుతాయని ఆయన తెలిపారు. ఉపాధి పనులు కల్పించనివారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జిసి పాలెం గ్రామంలో మామిడిమొక్కల పెంపకం పరిశీలించి వారికి సూచనలు చేశామన్నారు. కార్యక్రమంలో మండల ఎపిఓ వసుధ, ఇసి వరదరాజులు, ఉపసర్పంచ్ లింగారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సి.యం.చిత్రపటానికి పాలాభిషేకం

సి.యం.చిత్రపటానికి అభిషేకం చేస్తున్న నాయకులు

నందికొట్కూరు,సెప్టెంబర్ 12, ప్రభాత వార్తః రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద ముస్లీం మైనార్టీల వివాహ నిర్వహణకు వై.యస్.ఆర్.షాదీ తోఫాను ప్రకటించడంతో ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ ఆదేశాల మేరకు ఏ.పి.ఉర్దు అకాడమి డైరెక్టర్ హాజీ షేక్ అబ్దుల్ షుకూర్ ఆధ్వర్యంలో సి.యం.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మాట్లాడుతు ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఇచ్చిన మాటకు కట్టుబడి షాదీ తోఫాను సి.యం.ప్రకటించడం హర్షణీయమని ఆయన అన్నారు, కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

మండల తెలుగు యువత అధ్యక్షులుగా సుమన్‌బాబు

గూడూరు,సెప్టెంబర్012,ప్రభాతవార్త: గూడూరు మండల తెలుగు యువత అధ్యక్షులుగా ఆర్ ఖానపురం గ్రామానికి చెందిన సుమన్‌బాబు నియామకం చేసినట్లు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి ఆకేపోగు ప్రభాకర్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక డాక్టర్ మన్నన్ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆకేపోగు ప్రభాకర్‌తో పాటు మండల కన్వీనర్ ఎల్ సుధాకర్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ బోయ గజేంద్రగోపాల్ నాయుడు,టీడీపీ సీనియర్ నాయకులు డి సుందరాజు హాజరై మండల తెలుగు యువత అధ్యక్షుడిని ఎన్నికున్నారు. ఈ సందర్భంగా ఆకేపోగు ప్రభాకర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చెందుకు యువత సైనికుల్లా పని చేయాలని అన్నారు. వైసీసి ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్ళాలను వారు అన్నారు. వచ్చె ఎన్నిక

కడుపు నొప్పి తాళలేక మహిళ మృతి

సి బెలగల్,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త: మండలంలోని గుండ్రేవుల గ్రామానికి చెందిన హెచ్. శిరోమణి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు వివరాల మెరకు గుండ్రేవుల గ్రామానికి చెందిన హెచ్ రాముడుకు ఐదు మంది కుమార్తెలు, ఒక కుమారుడు ఐదవ కుమార్తె శిరోమణి టీటీసీ పూర్తి చేసింది. గత ఆరు నెలల నుండి శిరోమణి కడుపు నొప్పితో బాద పడుతుంది. సోమవారం ఉదయం కడుపు నొప్పి విపరితంగా రావడంతో బాద భరించలేక ఇంట్లో ఉన్న పురుగుల మంది తాగి ఆత్మహత్య చేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించేలోపు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతిరాలు తండ్రి రాముడు ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివాంజల్ తెలిపారు.

స్పందనకి 86 ఫిర్యాదులు

- సమస్యలు పరిష్కరించండి - జిల్లా ఎస్పీ

స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ

నంద్యాల క్రైం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: చట్టపరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పోలీస్ అదికారులను అదేశించారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్పందన ఫిర్యాదులు మరలా పునరావృతం కాకుండా చూడాలని ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత పోలీస్ అదికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారం చూపాలని అదేశించారు. స్పందన కార్యక్రమంలో ఎక్కువగా అన్నదమ్ముల ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, భార్యభర్తల తగాదాలు, భర్త, అత్తారింటి వేదింపులు, సీనియర్ సిటిజన్స్ సమస్యలు ఇలా తమకున్న అనేక సమస్యలు ఎస్పీ ముందు స్వేచ్ఛాగా విన్నవించుకున్నారు. కొందరు తల్లిదండ్రుల నుంచి అస్తిలాక్కొని బయటకు పంపిన సంఘటనలు కూడ వచ్చాయి. సీనియర్ సిటిజన్ల పట్ల మానవత్వంతో మెలగాలని జిల్లా ఎస్పీ సూచించారు. స్పందనకు 86 ఫిర్యాదులు అందడంతో సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడారు. కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుదారులకు ఓంకారదేవస్థానం వారు భోజనసదుపాయాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పీ రామాంజినాయక్, టౌన్ డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, ఎస్ఐ కల్పనతో పాటు పలువురు పాల్గొన్నారు.

జన్యు లోపంతో శివువు జననం

- తల్లడిల్లి పోతున్న తల్లిదండ్రులు

జన్మించిన వింతశిశువు

ఎమ్మిగనూరు సెప్టెంబరు 12 ప్రభాతవార్త : ఎమ్మిగనూరు మండల కందనాతి గ్రామంలో వింతశిశువుకు జన్మించింది. గ్రామంలో నివాసం ఉంటున్నా సుంకన్న,పార్వతీలకు సంవత్సరం క్రితం వివాహం జరిగింది. పార్వతికు నిన్న రాత్రి పురిటి నోప్పులు రావడంతో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వచ్చారు.అక్కడ వైద్యులు కాన్పు చేసి శిశువు ను బయటకు తిశారు.అయితే బయటకు వచ్చిన శిశువుకు పూర్తిగా చర్మంలోనే కళ్లు మూసుకొని పోయి కళ్లు లేకుండా, చేతి,కాళ్ళు,వేళ్ళు కూడా విడిగా లేకుండా పూర్తిగా అతుకొని జన్మించాడు.వెంటనే వైద్యులు కర్నూలు కు తరలించగా అక్కడ నుండి హైదరాబాద్‌కు శిశువును తరలించారు.అక్కడ కూడా వైద్యులు ఏమి చేయలేము అని చెప్పడంతో ఎమ్మిగ నూరుకు శిశువును తీసుకొని వచ్చారు.అయితే మొదటి కాన్పులో శిశువు ఇలా జన్మించడంతో ఆ తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.వైద్యులు మాత్రం జన్యు లోపంతోనే ఇలా జన్మిస్తారని తెలిపారు .ఈ వింత శిశువును చూడటానికి ప్రజలు ఎగబడుతున్నారు.

తెదేపా ఎల్లవేళాల కృషిచేస్తా

- మాజి మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి

వెలుగోడు(ఆత్మకూరు), సెప్టెంబరు12,ప్రభావార్త : వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అరాచక పాలన వల్ల రాష్ట్రంలో ఆర్థికసంక్షోభం నెలకొందని అన్ని రంగాల్లో వెనకబడి ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పరుచడం తెలుగుదేశంపార్టీకే సాధ్యమని మాజి మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి అన్నారు.సోమవారం ఆత్మకూరు పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో దౌర్జన్యాలు ఎక్కువ అవడంతో సామాన్య ప్రజలు జీవించలేని పరిస్థితి నెలకొన్నట్లు తెలిపారు.రాష్ట్రానికి రాజ ధాని లేకుండా పాలించిన ఘనత వైకాపాకే దక్కుతుందన్నా రు.వైకాపా అరాచకపాలనకు స్వస్థి పలుకేందుకు ప్రజలు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి తెలుగుదేశంపార్టీకి పట్టం కట్టాలన్నారు.శ్రీశైల ం,పాణ్యం నియోజకవర్గాల్లో తమ కుటుంబానికి మూడు తరాల అనుబంధం ఉన్నట్లు తెలిపారు.తనకున్న క్యాడర్‌తో తెలుగుదేశంపార్టీ అభివృద్ధి అహర్నిశలు కృషి చేస్తానని మాజి మంత్రి ఏరాసు తెలిపారు.సమావేశంలో మాజి ఎంపిటిసి నూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ముద్దాయికి జైలుశిక్ష

ఆదోనిలీగల్, సెప్టెంబర్12, ప్రభాతవార్త ; శంకర్‌నగర్‌కు చెందిన దూదేకుల చిన్నరాజా సాబునుకు లారీ దొంగతనం కేసులో మూడు నెలల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భీమిరెడ్డి కాలనీకి చెందిన పి.శ్రీనివాసులు లారీ(ఏపీ27టీ 7117) 26-10-2014లో ఆలూరు రోడ్డులో ఉండగా, దొంగలు దొంగలించారని బాధితుడు ఆదోని టూటౌన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు శంకర్‌నగర్‌కు చెందిన దూదేకుల చిన్నరాజాసాబ్‌ను 01-11-2014వ తేదీన అరెస్టు చేసి, లారీని స్వాధీనం చేసుకుని, కోర్టులో హాజరు పరిచారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన మెజిస్ట్రేట్ శ్రీకాంత్ ముద్దాయిఐ నేరం రుజువు కావడంతో మూడు నెలల సాధారణ జైలుశిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయాలి

-జగనన్న స్పోర్ట్స్‌క్లబ్ యాప్ ఎంతో ఉపయోగకరం - జిల్లా కలెక్టర్

నంద్యాల, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాలోని విద్యార్థులు క్రీడాకారులపట్ల అసక్తి పెంచాలని వారిలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు జగనన్న స్పోర్ట్స్ క్లబ్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పోర్ట్స్‌క్లబ్ యాప్‌ను, ప్రచార వాల్‌పోస్టర్‌ను అవిష్కరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ మహిళలు కూడ ఈనాడు క్రీడల్లో రాణిస్తు జాతీయ అంతర్జాతీయ పోటీల్లో బహుమతులు, అవార్డులు సాధిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా క్రీడాసాధికారిక సంస్థ చీఫ్ కోచ్ ఎంఎన్‌వి రాజు అధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిగ్రామంలో స్పోర్ట్స్ క్లబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని గ్రామీణ క్రీడలను ప్రొత్సహించేవిధంగా జగనన్న స్పోర్ట్స్‌క్లబ్ యాప్‌ను రూపొందించిందన్నారు. ఈయాప్‌పై మండల, గ్రామీణ స్థాయి అదికారులు విస్తృతప్రచారం కల్పించాలన్నారు. క్రీడాకారులను సంఘటిత పరిచే క్లబ్‌ల ద్వారా క్రీడాకారులు వెలుగులోకి వస్తారన్నారు. మొబైల్ ప్లేస్టోర్ నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని గ్రామీణ క్రీడలు నమోదుచేయగలిగితే గ్రామీణ క్రీడాకారుల ప్రతిభ తెలుస్తుందని జగనన్న స్పోర్ట్స్ క్లబ్ యాప్‌ను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో క్రీడాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

స్పోర్ట్స్‌క్లబ్ యాప్‌ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్, జేసి

వైయస్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

పేదోళ్ల పెళ్లిల సందండి

నంద్యాల క్రైం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: పేదోళ్ళ పెళ్లిలసందండికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ఒక అన్న కొడుకు, తమ్ముడు, చెల్లెలి, దేవునిలాగ ప్రజల హృదయాల్లో గావించబడ్డారని నంద్యాల శాసన సభ్యులు శిలా ప్రవిచం ద్రకిశోర్‌రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో వైయస్ఆర్ కార్యకర్తల్లో జోష్ నింపబోతుందని పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే స్వగృహంలో వైయస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించడంతో పాటు పాలాభిషేకం ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, వర్క్‌బోర్డు చైర్మన్ ఖాదర్‌బాష, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, చైర్మన్ మాబున్నిసాతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ప్రస్తుతం అడపిల్లలు పెళ్లి చేసుకోవాలంటే కుటుంబంలో అతికష్టంగా భారం మారిందని ఎంతో ఖర్చుతో కూడిన కార్యమని బంగారం, తాళిబొట్టు, నూతన వస్త్రాలు, భోజనం, పెళ్లిమండపం, పెళ్లి బాజాభంత్రీలు, మోగేవరకు ఖర్చులతో కూడిన పని అన్నారు. తల్లిద ండ్రులు అప్పులుచేసి పెళ్లిల్లు చేసుకోలేక జీవితాంతం వరకు అందోళన పడుతున్న తరణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు బహుత్తరమైన పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతో మేలు చేశారన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, కౌన్సిలర్లు తమీమ్, జప్రీత్, అమృతరాజు, తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ జియో ప్రసారాలు యధావిధిగా జరుగుతాయిః డిజిటల్ జియో ప్రసారాలు యధావిధిగా జరుగుతాయని నంద్యాల శాసన సభ్యులు శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. జియో డిజిటల్ ప్రసారాలకు ముందస్తుగా శిల్పా డిజిటల్ టివి హక్కులు పొందాయని ఇందులో సంకోచన లేదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాష, వక్స్‌బోర్డు చైర్మన్ నూర్‌బాష, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసాలతో కలసి విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. జియో డిజిటల్ టివి కో-ఆర్డినేటర్ హక్కులు పొంది హక్కులతోనే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గత రాత్రి అనాధికారంగా జియో డిజిటల్ టివి ప్రసారాలు చేయడంతో ఆసంస్థ తరుపున వచ్చిన నాగేశ్వర్‌రావు ప్రసారాలను అపివేశారని సంస్థ హక్కులు శిల్పా డిజిటివికి ఉన్నాయని పేర్కొన్నారు. గత రాత్రి జరిగిన సంఘటనపై మా అనుచర వర్గం వారి గానీ ఎలాంటి గొడవలు సృష్టించలేదని కేవలం పనిగట్టుకొని కొందరు మాట్లాడుతున్నారు. అందోళన వ్యక్తం చేశారు.

అక్టోబర్ నుండి వైఎస్సార్ కళ్యాణమస్తు,వైఎస్సార్ షాదీ తోఫా

కల్లూరు,సెప్టెంబర్12,ప్రభాతవార్త: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలతోపాటు వికలాంగులు,భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు చెందిన ఆడపిల్లల వివాహం సందర్భంగా వైఎస్సార్ కళ్యాణమస్తు,వైఎస్సార్ షాదీ తోఫా పథకానికి కేబినెట్ ఆమోదించిన విషయం తెలిసిందే.అందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు అర్బన్ 21వ వార్డులో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి ఘననివాళులర్పించడంతోపాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కర్నూలు నగర మేయర్ బి.వై.రామయ్య కూడా ఎమ్మెల్యేతోపాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ మరియు స్టాండింగ్ కమిటీ మెంబర్ వైజా అరుణ,స్టాండింగ్ కమిటీ మెంబర్ సానా శ్రీనివాసులు,కార్పొరేటర్లు సాబూరి మాధురి,మిద్దె చిట్టెమ్మ,నారాయణరెడ్డి, మైతాపు నరసింహులు,దండు లక్ష్మికాంత్‌రెడ్డి,కాశపోగు జయరాముడు,సుదర్శన్‌రెడ్డి, ఎరుకల వెంకటేశ్వర్లు,పెద్దపాడు శ్రీధర్‌రెడ్డి,కవినాథ్‌రెడ్డి,కల్లూరు మండల జెడ్పీటీసీ అలా ప్రభాకర్‌రెడ్డి,కల్లూరు సింగిల్ విండో ప్రెసిండెంట్ శివశంకర్‌రెడ్డి,వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతు గోపాల్‌రెడ్డి,వైఎస్సార్‌సీపీ నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్సీ సెల్ శివ సందెపోగు,పెద్దటేకూరు హనుమంతరెడ్డి,21వ వార్డు నాయకులు వైజా బాలచంద్రారెడ్డి,ధర్మ,సంజీవరెడ్డి,శంకర్‌రెడ్డి,పెద్దటేకూరు హనుమంతరెడ్డి,బాబన్న,కె.వి.రమణారెడ్డి,పెద్దన్న,రాజు,సాయి,ఇంకా పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు

లిఫ్ట్ ఇరిగేషన్ ద్వార గ్రామం సస్యశ్యామలం

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

మాట్లాడుతున్న మంత్రి జయరాం

ఆస్పరి,సెప్టెంబరు 12,ప్రభాతవార్త : హంద్రీనీవా నుండి బనవనూరు గ్రామానికి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వార వెయ్యి ఎకరాలకు సాగునీరు, చుట్టువక్కల గ్రామాలకు తాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. సోమవారం మండల పరిధిలోని బనవనూరు గ్రామంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచ్ పెద్దిరెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. ముందుగా సచివాలయంలో అధికారులతో గ్రామ అభివృద్ధిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి చిన్నారులు,గర్భిణులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం,బాలామృతం,జగనన్న గోరుముద్ద వంటి వివరాలను అడిగి తెలుసుకుని మద్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించారు. అక్కడి నుండి మంత్రి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి రాకపోకలు సాగించే బిటి రోడ్డు గుంతల మయంగా మారి అద్వాన్నంగా ఉందని,కనుకులాగు వంక కల్వర్టులో పెద్ద గొయ్యి ఏర్పడడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఉందని పలువురు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అలాగే ఎస్‌సి కాలనీలో సిసి రోడ్డు,డ్రైనేజీ, తాగునీటి సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం మంత్రి జయరాం మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామంలో రూ.60లక్షలతో సిసి రోడ్లు,రైతుభరోసా,సచివాలయ నిర్మాణాలు చేటట్టడం జరిగిందన్నారు. సిఎం జగన్ సచివాలయ కేంద్రానికి రూ.20లక్షల నిధులు మంజూరు చేశారని అందులో ఎస్‌సి కాలనీలో సిసి రోడ్లు,డ్రైనేజీకి రూ.10లక్షలు,ఎస్‌సి,బిసి కాలనీలో మరుగుదొడ్ల నిర్మాణానికి చెరో రూ.5లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. అర్హత ఉండి పథకాలు అందని వారుంటే వారి వివరాలు సేకరించి పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయ ఉద్యోగులు,వాలంటరీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి,కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర,జడ్‌పిటిసి దొరబాబు,మాజీ కన్వినర్ సుంకర రామాంజనేయులు,సింగిల్‌విండో చైర్మన్ కట్టెల గోవర్ధన్,మాజీ చైర్మన్ కేశవరెడ్డి,ఆస్పరి,ఆలూరు వైకాపా మండల కన్వినర్లు పెద్దయ్య,వీరేష్,వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డి కోటకొండ రాజగోపాల్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి రాంభీమ్‌నాయుడు,మాజీ సర్పంచ్ రంగన్న, హసన్,విలేకరి సుంకన్న,రాజన్నగౌడ్,కౌలుట్ల,నాయుడు, శివ,లక్ష్మన్న,రాజన్న,తిమ్మప్ప,ప్రకాష్,ఏఓ మునెమ్మ,ఈఓఆర్‌డి సూర్యనరసింహారెడ్డి,పంచాయతీ కార్యదర్శి నబీరసూల్ తదితరులు పాల్గొన్నారు.

కొడాలి నాని దిష్టిబొమ్మ దగ్ధం

మాజీ మంత్రి కొడాలి నాని దిష్టిబొమ్మ తగలబెడుతున్న దృశ్యం

కర్నూలు న్యూసిటి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్తః గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్టీఆర్, చంద్రబాబు కుటుంబాలపై అసభ్యపదజాలం వాడినందుకు కర్నూలు పార్లమెంటు అద్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. సోమవారం విశేశ్వరయ్య సర్కిల్ వద్ద పార్టీ శ్రేణులతో కలిసి కొడాలి నాని దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ కుమారుడు హరికృష్ణ కాళ్లు పట్టుకొని సీటు తెచ్చుకొని ఎమ్మెల్యేగా పోటీచేసి గెలిచి ఈరోజు వారి కుటుంబాన్ని తిట్టింత తోడివయ్యావా అంటూ తల్లిపాలుతాగి రొమ్మునే పొడిచేవాడివయ్యావు అన్నారు. టీలు అందించే నీకు ఎమ్మెల్యేస్థాయి కల్పించిన ఎన్టిఆర్ కుటుంబ సభ్యులనే విమర్శించేస్థాయికి ఎదిగావు నీలాంటి నీచుడు, ద్రోహి ఇంకోడు లేరు నువ్వా నారాలోకేష్‌ను విమర్శించేది అన్నారు. త్వరలో నీకు గుడివాడ ప్రజలు చెప్పులతో, రాళ్ళతో చీపురలతో బుద్ధిచెప్పెరోజు వస్తుందన్నారు. మంత్రిపదవి పోయినప్పటి నుంచి మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. మీరు నోటికొచ్చినట్లు విమర్శలు చేసు్తండడం మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో వైకుంఠ మల్లిఖార్జున, బి దేవేంద్రప్ప, తెలుగుయువత అధ్యక్షులు ఎస్ అబ్బాస్, నగర అధ్యక్షులు గున్నా మార్కు, పరమేష్, పాల్‌రాజు, జె తిరుపాలు, పి హనుమంతరావుచౌదరి, చంద్రకళాబాయి, పోతురాజు రవికుమార్, నాగేశ్వర్‌రెడ్డి, పోగు బజార్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన పాఠశాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

పాఠశాల భవనాన్ని పరిశీస్తున్న మాజీ ఎమ్మెల్యే

పాణ్యం, సెప్టెంబర్12, ప్రభాతవార్త ; మండలకేంద్రంలోని ఇందిరా చెంచు కాలనీలో ప్రభుత్వ పాఠశాలను అధికార పార్టీ నాయకులు నివాస గృహంగా మార్చిన ఘటనపై సోమవారం పాఠశాల భవనాన్ని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి గౌరుచరితారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన నాయకులు ప్రభుత్వ గిరిజన పాఠశాలను తన సొంత ఇల్లుగా మార్చుకోవడం చాలా దారుణమన్నారు. పాఠశాలగా ఉన్న దానిని బెడ్ రూమ్, కిచెన్, హాలుగా మార్చుకోవడం వారికే చెందుతుందన్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు వారిపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటోనన్నారు. వైసీపీ నాయకుడు పాఠశాల భవనాన్ని కమ్యూనిటీ హాలుగా మారుస్తానని స్థానికులతో కలిసి చందాలు వసూలు చేశానని పుకార్లు పుట్టించారన్నారు. క్షేత్రస్థాయిలో కాలనీలోని గిరిజనులను అడిగి తెలుసుకుంటూ ఎవరూ ఒక్కరూపాయి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ఇవ్వలేదని చెప్పడం గమనార్హం. అంతేగాకుండా శ్మశానం కోసం ప్రభుత్వం భూమిని కేటాయిస్తే అతను సొంత పొలంగా చేసుకుని తోటగా వాడుకుంటున్నారన్నారు. ఈ వైసీపీ నాయకుడి కూతురు ప్రభుత్వం రేషన్‌షాపు కోసం భవనాన్ని కేటాయిస్తే అదే భవనంలో కుటుంబ సభ్యులతో జీవనం కొనసాగించడం చాలా దారుణమని చెప్పారు. ఈ ప్రభుత్వ స్థలాలు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలే గానీ అధికార పార్టీ అండతో భూకబ్జాలు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ స్పందన కార్యక్రమంలో తహసీల్దార్ మల్లికార్జునరెడ్డికి మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, టీడీపీ నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు జయరా మిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ నారాయణమ్మ, రమణమూర్తి, లాయర్‌బాబు, కుమార్‌రె డ్డి, ఎంపీటీసీ రంగ రమేష్, ఖాదర్‌బాషా, వెంకటాద్రి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హత్యకేసులో ముద్దాయిలు అరెస్టు

-అక్రమ సంబంధమే హత్యకుదారితీసిందన్న పోలీసులు

- నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

హత్యకేసులో నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

మహానంది, సెప్టెంబర్ 12, ప్రభాతవార్తః మహానందిలో ఈనెల 4వ తేదిన జరిగిన హత్యకేసులో నలుగురు ముద్దాయిలను అరెస్టుచేసినట్లు నంద్యాల సిఐ రవీంద్ర తెలిపారు. మహానంది సమీపంలోని కాశిరెడ్డినాయన అశ్రయం సమీపంలో అర్ధరాత్రి మెడకు షర్టు బిగించి, గొంతుపికిసి హత్యచేసినట్లు పోలీసులు భావించారు. సిఐ తెలిపిన వివరాల మేరకు మృతిచెందిన సంగటి రాము భార్య రేణుఖ అక్రమ సంబంధం పెట్టుకున్న బాబా ఫకృద్దిన్ అలియాస్ బాబు భర్త అడ్డుగా ఉన్నాడని పథకం పన్ని మిత్రులైన రేణు, ప్రేమ్ వారి సహాయంతో హత్యచేసినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితులను సాయంత్రం 4 గంటల సమయంలో అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు వారు తెలిపారు. ఈసమావేశంలో మహానంది ఎస్ఐ నాగార్జున్‌రెడ్డి, ఎఎస్ఐ కృష్ణుడు, హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మీకాంతం, రాంమోహన్, కానిస్టేబుళ్లు శేషన్న తదితరులున్నారు.

న్యూ రవీంద్ర భారతి స్కూల్ మూసివేతకు ఉత్తర్వులు

నందికొట్కూరు,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త: పట్టణంలోని న్యూ రవీంద్ర భారతి ఇంగ్లీష్ మీడియం అప్పర్ ప్రైమరీ స్కూల్ సంఘయ్యపేట నందికొట్కూరు పాఠశాలను మూసి వేయాలని జిల్లా విద్యాధికారి ఉత్తర్వుల మేరకు తక్షణమే మూసి వేయాలని ఆదేశించినట్లుగా మండల విద్యాధికారి ఫైజున్నిషాబేగం ఓ ప్రకటనలో తెలిపారు. పాఠశాల యొక్క గుర్తింపు ప్రతిపాదనలు సరిగా లేనందువల్ల, సరైన పత్రములు సమర్పించనందు వలన నంద్యాల జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు పాఠశాల యాజమాన్యాన్ని మూసివేయాలని తెలిపామన్నారు. అందులోని పిల్లలను సమీప పాఠశాలలో చేర్పించ వలసినదిగా పాఠశాల కరస్పాండెంట్‌ను ఆదేశించామని, దీనిని తల్లిదండ్రులు గమనించాలని ఆమె తెలిపారు.

విధుల నిర్లక్ష్యంపై ఉపాధ్యాయుడు సస్పెన్షన్

నంద్యాల విద్య, సెప్టెంబర్ 12, ప్రభాతవార్తః నంద్యాల జిల్లా జూపాడు బంగ్లా మండలం కొత్తసిద్దేశ్వరం పాఠశాలలో సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న సి సుదీర్‌వర్మను ఉమ్మడి జిల్లా విద్యాశాఖాధికారి రంగారెడ్డి సస్పెన్షన్ చేస్తు ఉత్తర్వులు అర్‌సినం. 1880/బి2/2022 మేంకు ఉత్తర్వులు జారీచేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించాడని అతని స్థానంలో ఉన్నతాధికారుల అనుమతిలేకుండా సొంతంగా విద్యావాలంటరీగా మరోకరిని నియమించి చదువుచెప్పించడం, విధులకు ఢుమ్మాకొట్టడంతో పాటు ఆగ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులు పలుమార్లు ఫిర్యాదులు చేశారు. సిపిఐ పార్టీ నాయకులు కూడ అతనిపై లిఖీతపూర్వకంగా ఫిర్యాదులు ఇచ్చారు. ఒక పత్రికలో వచ్చిన కథనం మేరకు విచారణణ చేశారు. ఆగ్రామంలోని పాఠశాలలో 22 మంది విద్యార్థులున్నారు. పాఠశాలకు సంబంధించిన రిజిస్టర్‌లు, రికార్డులు, మధ్యాహ్నభోజన పథకం, ప్రమోషన రిజిష్టర్ వంటి వాటిని సరిగా నిర్వహించకపోవడంతో పాటు స్కూల్ కాంప్లెక్స్‌కు వచ్చిన ప్రభుత్వ నిధులు